# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 28 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 288 | పేజీలు 09 | వెల : 6/-


## ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్

- తెలంగాణలో మోడీకి ఓట్లడిగే హక్కు లేదు
- విభజన హామీలను అమలుచేసింది లేదు..
- దేవుని పేరుతో కాకుండా అభివృద్ధిపై ఓట్లడిగే దమ్ము బీజేపీకి ఉందా..?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడిగే అర్హత ప్రధాని మోడీకి లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ వనస్థలిపురం రైతు బజార్ వద్ద, అల్వాల్ సర్కిల్ కైకుర్ వద్ద కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మోడీ ఏ మొఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు స్టీల్, రైల్వే కోచ్, ఐటీఐ ఆర్ కంపెనీ, పాలమూరు ఎత్తిపోతల పథకం ఎందుకు ఇవ్వలేదన్నారు. ఓబీసీ, ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని, మోడీ రిజర్వేషన్లపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. బీజేపీ మతం, దేవుని పేరుతో ఓట్లు అడుగుతోందని, దమ్ముంటే అభివృద్ధి పేరుతో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ పుట్టకముందే తెలంగాణలో శ్రీరామ నవమి జరుపుకున్నారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు విస్తరింప చేస్తామన్నారు. మూసీ నదిని ఆధునీకరిస్తామని చెప్పారు. గతంలో మల్కాజిగిరి నుంచి తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎల్బీనగర్ ప్రజలు 29 వేల మెజార్టీని అందించారని గుర్తు చేశారు. సునీతా మహేందర్ రెడ్డికి 30 వేల మెజార్టీని ఇవ్వాలని కోరారు. గతంలో ఎల్బీనగర్‌లో బీజేపీ కార్పొరేటర్లను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. మల్కాజిగిరికి ఈటల రాజేందర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సభల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ల ఉపసంహరణకు నేడే చివరి రోజు

ఇండిపెండెంట్లను బరిలోంచి తప్పించేందుకు ప్రధాన పార్టీల యత్నాలు

సోమవారం రాత్రి వరకు వెల్లడి కానున్న తుది జాబితా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో లోక్‌సభ నామినేషన్ల ఉపసంహరణకు నేటితో గడువు ముగియనుంది. పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థులకు చెందిన 1,060 నామినేషన్ సెట్లను అనుమతించారు. మొత్తం 17 నియోజక వర్గాలకు గాను 7 స్థానాల్లో 40 మందికి పైగా పోటీలో ఉన్నారు. మెదక్‌లో అత్యధికంగా 53 మంది, ఆ తర్వాత భువనగిరి 51,పెద్దపల్లి 49, వరంగల్ 48, సికింద్రాబాద్, చేవెళ్లలో 46, ఖమ్మంలో 41 మంది బరిలో ఉన్నారు. ఈ స్థానాల నుంచి ఎక్కువ మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆయా స్థానాల్లోని ఇండిపెండెంట్లు పోటీనుంచి తప్పుకునేలా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఉపసంహరణల అనంతరం సోమవారం రాత్రి వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడి కానుంది.

## కాంగ్రెస్ పార్టీ పట్టుకొమ్మలు



- గ్రామ, మండల కమిటీల తీర్మానాలు, ఎమ్మెల్యే అనుమతులు లేకుండా గాంధీభవన్ ఘర్ వాపసీ చేరికలు చెల్లవు..
- పార్టీకి ద్రోహం చేసిన పల్టీమార్ నాయకులు కాంగ్రెస్ లో చేరే హక్కులేదు.. సహాయ నిరాకరణ తప్పదు
- గాంధీభవన్ లోని నాయకులకు స్థానిక పరిస్థితులు తెలియక వాటిలో చేర్చుకుంటారు
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భువనగిరి మండల నాయకులకు ఎలా పార్టీ శాలువాలు కప్పుతారు?

9లో..

## బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి



- కూకట్ పల్లి 121 డివిజన్లలో భారీ రోడ్డు షో, పార్టీ కార్యాలయం ప్రారంభం..
- రెండు పార్టీలు ఒక్కటై ప్రజలను వంచిస్తున్నారు
- కాంగ్రెస్ వస్తే కులగణన చేస్తాం
- మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేంధర్ రెడ్డి

6లో..

## రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రిజర్వేషన్ల వ్యవహారంలో సంఘ్‌పరివార్ పేరిట జరుగుతున్న దుష్ప్రచారానికి ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) సర్ సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్‌జీ భగవత్ ఎట్టకేలకు తెరదించారు. సమాజంలో సామాజిక, ఆర్థికఅసమానతలను రూపుమాపేందుకు రాజ్యాంగంలో రిజర్వేషన్లను హక్కుగా పొందుపర్చడం జరిగిందని, అసమానతలు తొలగిపోయేవంత వరకు రిజర్వేషన్లు యధాతథంగా కొనసాగాలన్నదే సంఘ్‌పరివార్ అభిప్రాయం అని స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనుబంధ సంస్థగా స్థాపించిన విద్యా భారతి విజాన కేంద్రం (సిబిఎస్ఈ) విద్యాసంస్థను పరమహంస పరివ్రాజకాచార్య పద్మభూషణ్ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిజీ దివ్యసుముఖములో డాక్టర్ మోహన్‌జీ భగవత్ ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లకు సంఘ్ పరివార్ వ్యతిరేకం అంటూ ఇటీవల సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదంటూ తీవ్రంగా ఖండించడంతో పాటు వాస్తవానికి సంఘ్ పరివార్ మొదటి నుండి రిజర్వేషన్లకు అనుకూలంగా ఉందని వివరించారు. ప్రపంచాన్ని తెలుసుకునేందుకు మార్గం అయిన విద్యను లోక కళ్యాణానికి ఉపయోగించాలని సూచించారు. 1952వ సంవత్సరంలో శ్రీసరస్వతి శిశు మందిర్ ఒక చిన్న గదిలో ప్రారంభం అయ్యిందని, అప్పట్లో దేశవ్యాప్తంగా వేలాది పాఠశాలలు కొనసాగుతున్నట్లు తెలిపారు.



సనాతన భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల మిళితం అయిన ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తూ శ్రీ సరస్వతి విద్యాపీఠం సమాజానికి ఎనలేని సేవలు అందిస్తుందని కొనియాడారు. ప్రస్తుతం సిబిఎస్ఈ విద్యావిధానంతో కూడిన ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభించినప్పటికీ దేశభక్తి, సామాజిక విలువలతో కూడిన విద్యకు విద్యాపీఠం పెద్దపీట వేయడం జరగుతుందన్నారు. విదేశాలకు విహారయాత్రలకు వెళ్లాలనుకునే భారతీయులు ముందుగా అయోధ్య లాంటి పుణ్య క్షేత్రాలను సందర్శిస్తే దేశభక్తి మరింత తగా పెరుగుతుందని అన్నారు. స్వయంసేవక్‌లు తమ తుదిశ్వాస వరకు సమాజ హితాన్ని కాంక్షించి మాత్రమే పనిచేస్తారని, భారతీయులంతా శ్రీరాముని బాటలో నగవాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ తదితర సాంకేతిక విప్లవాలను సమాజహితం కోసం మాత్రమే వినియోగించాలని సూచించారు. ఇటీవల కాలంలో సంఘ్ పరివార్‌పై కూడా పనికట్టుకొని కొందరు తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరం అని అన్నారు. అంతకు ముందు అనుగ్రహ భాషణం చేసిన చిన్నజీయర్‌స్వామి ప్రసంగిస్తూ దేశం సమస్యల్లో ఉన్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

మిగతా 9లో..

## హంగ్ వస్తే మనమే కీలకం

- గోదావరిని తరలిస్తున్న మోడీ
- బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చేట్టు లేవు
- కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయిండ్రు..
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"ప్రధాని నరేంద్ర మోడీ గోదావరి జలాలను కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇస్తాన్నంటుండు.. మన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి నోరు మూసుకొని ఉన్నడు.. బీజేపీకి దేశవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో 200 సీట్లు కూడా వచ్చేట్టు లేవు.. దేశంలో హంగ్ వస్తే మనమిక్కడ గెలిచే 14 సీట్లతో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఆదివారం హన్మకొండ చౌరస్తాలో జరిగిన బస్సుయాత్రలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. యువత ఆవేశంతో కాకుండా.. ఆలోచనతో ఓటు వేయాలని కోరారు. బీజేపీ అత్యంత ప్రమాదకరమైన పార్టీ అని, ఆ పార్టీకి ఉద్రేకం తప్పా వారి ఎజెండాలో ప్రజల కష్ట, సుఖాలు లేవని తెలిపారు. బేటీ బచావో, బేటీ పడావోతో ఎవరికన్న డబ్బులు పడ్డాయా అని ప్రశ్నించారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరైతే దాన్ని మోడీ గుజరాత్‌కు తరలించారని తెలిపారు. గిరిజన విశ్వవిద్యాలయం కోసం పదేండ్లు కొట్లాడితే ఎన్నికలకు ముందు ఇచ్చిండని, పదేండ్లు పడతదా అని ఎద్దేవా చేశారు. ఇంతకుముందే కృష్ణానదిని కేంద్రం కేఆర్ఎంబీకి అప్పచెప్పిందన్నారు. బీజేపీని వ్యతిరేకించినందుకు తన బిడ్డను జైల్లో పెట్టారని, జైళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. గీ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు.

**చేతకాని సీఎం.. :** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని కేసీఆర్ అన్నారు. రైతు బంధు డబ్బులు రాలేదని, పైగా కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నయని తెలిపారు. సాగు, తాగునీరు రాక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అయినా ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సీఎం చిత్ర విచిత్రంగా మాట్లాడుతున్నాడన్నారు. వరంగల్‌కు కాళేశ్వరం నీళ్లు రాలేదంటున్నారని, రామప్ప, పాకాలకు నీళ్లు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర, భూగోళం తెల్వదన్నారు. మన పాలనలో ఇలాంటి పరిస్థితి ఉండేనా.. ఇవన్నీ పోవాలంటే ఎవరు పోరాటం చేయాలే.. తానే చేయాలా.. అని, పోయిన ఎన్నికల్లో తనను కిందపడేసి మళ్లీ తానే కొట్లాడాలని చెబుతున్నరా.. అని ప్రజలనుద్దేశించి అన్నారు. హైదరాబాద్‌లో బిల్డర్లకు పర్మిషన్లు ఇవ్వడం లేదని, పర్మిషన్ ఇవ్వాలంటే కాంగ్రెస్ పార్టీకి లంచం ఇవ్వాలంటున్నారని ఆరోపించారు. తమ పాలనలో భూముల ధరలు పెరిగాయని, కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. మహిళలకు రూ.2,500, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. తెలంగాణ ఉద్యమం ఇంకా ముగియలేదని, తెలంగాణ పునరుజ్జీవం పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఓరుగల్లు పోరుగల్లు అయితేనే తెలంగాణ వచ్చిందన్నారు. కాళోజీ, జయశంకర్‌ను తలుచుకుంటేనే ఉద్రేకమొస్తదని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌లో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హెల్త్ యూనివర్సిటీతో పాటు ఉమ్మడి వరంగల్‌లో 5 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కాకతీయ మెగాటెక్స్‌టైల్స్ పార్క్‌ను ఏర్పాటు చేసుకున్నామని



మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-04-2024


## బిజెపిలో చేరిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సంజీవ్



పార్టీ కండువాతో ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపిటిసి మంద సంజీవ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం జానకంపేటకు చెందిన ఎంపీటీసీ, ఎడపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంద సంజీవ్ కుమార్ తో పాటు ఇతర బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు సుమారుగా 50 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్ స్రవంతి రెడ్డి, నాయకులు బంటు రాము,పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడిద్దాం

బహిరంగ సభలో టీ.డీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కార్మిక రైతు వ్యతిరేక ఫాసిస్టు బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని పిలుపునిస్తూ తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ పురం (టిడిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణమండపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.డీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో మత విద్వేష రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తన ప్రభుత్వం పదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి శూన్యం కాబట్టే, మతోన్మాదాన్ని ప్రచారంగా మార్చుకున్నాడని ఆలోచించారు. భారత జాతీయ వాదుల ఉద్యమం నేషనల్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు పాటిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. విద్యా, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పదేళ్లుగా దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగ రేటు విపరీతంగా పెరిగిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. తద్వారా కార్పొరేట్ల ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా పేద మధ్యతరగతి ప్రజల ఆదాయం 11 శాతం పడిపోయిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు 30 నుంచి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. 2023లో కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీ పార్టీనీ పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడించడంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జాతీయ నాయకులు జే.వీ చలపతిరావు, ఆల్ ఇండియా ఫ్రీడమ్ ఫైటర్స్ వెల్ఫేర్ జాతీయ అధ్యక్షుడు సర్దార్ భక్తావర్ సింగ్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త నైనాల గోవర్ధన్, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఎస్సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి సాయిబాబా, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు వి. ప్రభాకర్, ఎం. నరేందర్, ఎన్. దాసు, ఎం. వెంకన్న, ఎం. సుధాకర్, శివకుమార్, కషిఫ్ యూనస్, అలీ జుబైర్, వజీయుల్ల ఖాన్, మునీరుద్దీన్ ముజైద్ వి. భూమయ్య, గౌతం, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలూర మండలం హున్స గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందార్నా రవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా భాజపా ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చీల శంకర్, చిద్రపు అశోక్, సమ్మె శంకర్, బాదే గంగారాం,ఈరాయప్ప , మాజీ ఉప సర్పంచ్ హనుమాన్లు, మార్కాల్ శివకుమార్, కచ్చకాయల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ నూతన మందిరనిర్మాణానికి భూమిపూజ.

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రములో ఆదివారం 28 ఏప్రిల్ 2024 నాడు వీరాంజనేయ యూత్ ఆధ్వర్యములో,నరసింహుల సురేష్ శాస్త్రి, రవి శాస్త్రి చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి విరాంజనేయ ఉతన మందిర నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భముగా పండితులు యూత్ సభ్యులకు, అక్కడికి చేరుకున్న భక్రులకు, ప్రసాదము ఆశీర్వచనము, అందించారు. ఇంతకు మునుపు దాదాపు 50,55 సంవత్సరాల క్రితం ప్రతిష్టపించిన విరాంజనేయ విగ్రహాన్ని నూతనంగా నిర్మించే ఆలయంలో పునః ప్రతుస్థాపన గవించాటని ఆ విగ్రహానికి బయటకు





తీయుటకు, ఎలాంటి ఆటంకాలు జరుగకుండ అందరూ బాగిండాలని,వేదంపండిరులు శనివారం,యజ్ఞం జరిపించారు. ఈ మందిర భూమి పూజ కార్యాక్రమాములో విరాంజనేయ యూత్ సభ్యులతో పాటు గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నాకు చాలా ఇష్టం ఇష్టమైన గ్రామం పచ్చలనడ్కూడ

ఈ గ్రామానికి నాకు పూర్వ సంబంధం ఉంది

ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జాన్కంపేట్ నుంచి పచ్చలనడ్కుడకు త్రాగునీరు అందించాను

బీఆర్ఎస్ పార్టీ కంటే డబుల్ ఇస్తాఅంటేనే మోసపోయి కాంగ్రెస్ కు ఓట్లు వేశారు

వేల్పూర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వేల్పూరు మండల పరిధిలోని పచ్చలనడ్కూడా గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమైన గ్రామమని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... పచ్చలనడ్కుడ గ్రామం అంటే నాకు చాలా ఇష్టం అని, ఈ గ్రామానికి నాకు పూర్వ సంబంధం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జాన్కంపేట్ నుంచి పచ్చలనడ్కుడకు త్రాగునీరు అందించానని, స్థానికంగా ఉన్న ప్రశాంత్ రెడ్డి, కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడని, బాల్కొండ ప్రాంతానికి, అనేక నిధులు తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందు ఉంచారన్నారు. ఇంకా చేయడానికి ఎక్కడైనా మిగిలి ఉందా అంటే ఏమీ లేదు అని పేర్కొన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి తెలంగాణ తీసుకొచ్చి పదేళ్లు తెలంగాణ పచ్చగా కళకళలాడేగా మార్చాడన్నారు. అన్ని విధాలుగా ప్రజలకు సౌకర్యాలు కల్పించారని వివరించారు. ఇదంతా బాగుండే కానీ మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెప్పి టిఆర్ఎస్ పార్టీ కంటే సంక్షేమ పథకాలపై డబల్ ఇస్తానని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకొని గద్దెనెక్కిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన



విమర్శించారు. మళ్లీ అదే ధోరణితో గ్రామాల్లోకి కాంగ్రెస్, బిజెపి నాయకులు వస్తున్నారన్నారు. మాయమాటలు చెప్పడానికి వస్తున్న ఈ మోసపూరిత నాయకులను నిలదీయాలని సూచించారు. ఎలక్షన్ లో ఇస్తానన్న 4000 పింఛన్ ఏది, రుణమాఫీ ఎక్కడ, తులం బంగారం ఎక్కడ, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ, రైతుబంధు ఎక్కడ రైతు బీమా ఎక్కడ అని నిలదీయాలన్నారు. ఎక్కడికక్కడ నిలదీసి.. అడుగుతే సమాధానం చెప్పలేక పారిపోతారన్నారు అందుకే మన పార్టీ మన తెలంగాణ పార్టీ.. బిఆర్ఎస్ పార్టీ కొట్లాడాలంటే మంచి సమయం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చే నెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత పార్లమెంటు సమయంలో ఢిల్లీలో ఉంటా, పార్లమెంట్ అవ్వగానే పచ్చల నడుకుడా గ్రామం లాంటి గ్రామాల్లో ఉంటా అని ఆయన చెప్పారు. ఆశీర్వదించండి సేవకుల్లా పని చేస్తానన్నారు. బిజెపి కాంగ్రెస్ మోసపూరిత మాటలు వాగ్దానాలు నమ్మి మళ్ళీ మోసపోవద్దు అని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో వివిధ సామాజిక వర్గ ప్రజలు మేక పిల్ల, తాటి ముంజల గెల, నాగలి బహూకరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మని కవిత్వానికి చిరునామా సూరారం శంకర్

"మంచి కవిత్వం" సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సూరారం శంకర్ ఏ ప్రక్రియలో రాసిన అందులో కమ్మని కవిత్వం పాఠకులను ఆకర్షిస్తుందని, వచన కవిత్వం, గేయ కవిత్వం, గజల్స్ రాయడంలో సూరారం శైలి భిన్నమైనదని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మంచి కవిత్వంలో భాగంగా సూరారం శంకర్ సాహిత్యంతో ఒకరోజు అనే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల సూరారం శంకర్ సాహిత్య జీవితం కవితా వసంతమై సాగిందని ఆయన అభినందించారు. ఎత్తుగడలో, ముగింపులో సూరారం శైలి పాఠకులను కట్టిపడేస్తుందని, కవితా రచన పరిణామ క్రమంలో ఉదాత్తంగా ఉన్నతంగా సూరారం శంకర్ ఎదిగాడని ఆయన అన్నారు. సూరారం శంకర్ రాసిన" రెండు జ్ఞాపకాలు" కవితా సంపుటి వచన కవిత్వం రాసేవారికి పాఠ్యపుస్తకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ మంచి కవిత్వానికి సూరారం శంకర్ చక్కని ప్రతీక అని వారు రచించిన సాహిత్యమంతా సౌందర్యంతో నిండి సౌజన్యాన్ని చైతన్యాన్ని సృజిస్తుందని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ గజల్ రచయిత వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ సాధన చేస్తేనే మెరుగైన కవిత్వం వస్తుందని, కవిత్వం హృదయస్తం కావాలని కోరారు. సూరారం శంకర్ మాట్లాడుతూ తన పుస్తకాలను ఏనాడు ఆవిష్కరించుకోలేదని, కానీ ఈరోజు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా 12 పుస్తకాల ఆవిష్కరణ జరిగిందని, వారు తన రచనలపై మాట్లాడడం తనకు గొప్ప పురస్కారంగా భావిస్తున్నట్టు తెలిపారు. హరిదా రచయితల సంఘం నిర్వహిస్తున్న "మంచి కవిత్వం" కార్యక్రమం వర్తమాన కవులకు, రాబోయే కవులకు ఒక దిక్సూచి లాగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మఠం సుజాత "వింత ప్రవర్తన", కామినేని రేణుక "అమ్మ ఊ కొట్టుకుంటుంది", అన్యం పద్మజా రెడ్డి " ఆత్మ విమర్శ" , నరాల సుధాకర్ "ఆమె", జి నరసింహ స్వామి "కలల వలలో", కాసర్ల నరేష్ రావు "ఆత్మహత్య", మద్దుకూరి సాయిబాబు "వర్షం ముద్దాడుతుంది" , విట్టం ధనంజయ్"ఓ మనిషి జర జాగ్రత్త" , తిరుమల శ్రీనివాస్ ఆర్య "శ్వాసాగ్ని" ఘనపురం దేవేందర్ "మై డియర్ గాడ్" కవితలను వినిపించారు. అనంతరం సంఘం పక్షాన సూరారం శంకర్, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయన్న, అల్లి మోహన్ రాజ్, చింతల శ్రీనివాస్, ఆర్ మధు, రూపేశ్, నాగేశ్, నాగనాథ్, రషీద్, హరి ప్రియ రమణ, తొగర్ల సురేశ్, ఎలగందుల లింబాద్రి, బోనాల ప్రకాష్, అన్నల్దాస్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మద్దతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డివిజన్ కార్యదర్శి వేల్పుర్ భూమయ్య ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్ర భవన్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు. పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు మరియు ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము అధిక ధరలు పెరిగిపోయాయని కావున పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరుస్తుందని వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యం. శివ కుమార్, జెల్ల మురళి, మోహన్, శంకర్, ఏళ్ళప్ప, రాజు పాల్గొన్నారు.

## శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలోని గుట్టపై నెలకొన్న శ్రీ పద్మావతి మల్లన్న స్వామి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి అదివారం భక్తులు వారికి తోచిన విధంగా ఆ స్వామి వారికి తీపి వంటకాలు నైవేద్యంగా సమర్పిస్తున్నారు. గ్రామంలోని భక్తులే కాకుండా, చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు ఆలయానికి విచ్చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. గతవారం బోధన్ పట్టణానికి చెందిన చక్రి మల్లయ్య ఆ దేవుడికి నైవేద్యం సమర్పించగా నేటి ఆదివారం ఊట్పల్లి గ్రామానికీ చెందిన చామకూర సాయిరెడ్డి దంపతులు కుమారుడు సాగర్ రెడ్డి, శ్రీ పద్మావతి మల్లన్న స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కారెగాం పోత రెడ్డి, టప్పా సాయిలు, పండరి, పీనింటి గంగా రెడ్డి, రవీందర్ రెడ్డి, కర్రోల్ల శ్రీకాంత్, గైనీ వినీత్, భాస్కర్, బోయి నరేశ్, శ్రీకాంత్ దంపతులు, మద్రాస్ సావిత్రి, లక్ష్మి, నిఖిత, బోయి సాయిలు, కుమార్తెలు, టప్పా ఓంకార్ మిత్రులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-04-24)F_times of varha main (13-2).qxd 4/29/2024 6:18 AM Page 3





# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని ఓడించండి



## సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేండ్లుగా అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఈ ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లిలో తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేసి రాజ్యాంగం,ప్రజాస్వామ్యానికి హాని తలపెట్టే విధంగా అనేక రాజ్యాంగ వ్యతిరేక చర్యలను తీసుకొచ్చిందన్నారు.సంపన్నులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తూ ప్రతిసారి ధరలు పెంచుతూ ప్రజలపై భారాలను మోపి పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను పెంచి బీజేపీ ప్రభుత్వం భారం మోపిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులు కాల రాసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను చేపడుతుందని ధ్వజమెత్తారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైనటువంటి వాటిని దుర్వినియోగపరిచి ప్రతిపక్ష పార్టీలను,నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు పెట్టి జైలులో పెడుతున్నారు. బిజెపి పదేండ్ల కాలంలో మహిళలు,దళితులు,మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ముఖ్యంగా మహిళలకు మైనార్టీలకు రక్షణ కరువైంది. బిజెపి మరొకసారి ఎన్నికల్లో గెలిచేందుకు మతద్వేషాలు రెచ్చగొట్టుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు.

బీజేపీ పదేళ్ల అధికారంలో నిరుద్యోగం పెరిగిపోయిందని నల్లధనం తీసుకొచ్చి ప్రజల బ్యాంకు ఖాతాలో వేస్తామన్న హామీ అమలు చేయలేదని మతాన్ని మతత్వాన్ని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం బిజెపి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అందుకు లౌకిక ప్రగతిశీల కూటమి అభ్యర్థి సిపిఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీల మాటలు నమ్మి మోసపోకుండా ప్రజల తరపున నిరంతరం పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోట రమేష్,సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు,నాయకులు ఏం వెంకటేశ్వర రావు, శంకర్ రెడ్డి, నరసింహారావు,దండ వెంకటరెడ్డి, రజిత,వజ్జె శ్రీనివాస్, రాంబాబు,రవి, ములకలపల్లి రాములు, బెల్లం కొండ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషానికి మానవహితానికి మధ్య జరుగుతున్న పోరే పార్లమెంట్ ఎన్నికలు

## విద్వేషం కావాలా..? మానవహితం కావాలా..?

## భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్వేషానికి, మానవహితానికి మధ్య జరుగుతున్న పోరే 18వ పార్లమెంటు ఎన్నికలు అని భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక న్యూ అంబేద్కర్ భవనములో నిర్వహించిన సదస్సు "పార్లమెంటు ఎన్నికలు - ఓటర్ల బాధ్యత" అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకమైన పవనాలు వీస్తున్నాయని, వారు ఎక్కువగా ఆశలు పెట్టుకున్న రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఓటర్ల నాడిని చూస్తే సగానికి పైగా సీట్లలో ఇండియా కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే తెలంగాణ ఓటర్లు ఒక నియంతను తొలగించుకున్నారని, ఇంకొక నియంతకు బుద్ధి చెప్పే దానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ దేశ ప్రజలకి బిజెపి అసలు రంగు అర్థమైందని, వారు మరోసారి వస్తే రాజ్యాంగాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని తొలగించి మత విద్వేషాలతో కూడిన సొంత రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టబోతున్నారని, అందుకోసమే వారిని పక్కన పెట్టాలని ప్రజలందరూ నిర్ణయించుకున్నారు. నిజామాబాదులో కూడా ఇండియా కూటమి అభ్యర్థి గెలవబోతున్నాడని, దానికోసం కార్యకర్తలు, ప్రజాస్వామ్య సంఘాల ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలు ఏమిటి..? అబద్ధాలు ఏమిటి..? తెలియచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షత వహించగా రైతు స్వరాజ్ జాతీయ నాయకులు కిరణ్, ప్రొఫెసర్ సుకుమార్, నర్ర రామారావు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, షేక్ హుస్సేన్ కో కన్వీనర్, కే. రామ్మోహన్రావు మల్లు స్వరాజ్యం ట్రస్టు కన్వీనర్, భాస్కర్, నరసింహులు, డాక్టర్ రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# బీ జె పి సంకల్పం వికసిత భారతం

## బిజెపి సీనియర్ నాయకులు జె. శంకర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం 2 వ వార్డు గోల్పర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఇంటింటికి బిజెపి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో మా గోల్పర్తి గ్రామాన్ని పట్టించుకునే వాళ్ళు లేరు. ఈ %దీ=రా% పార్టీ ఓల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చేస్తలేరు,తెలంగాణను ఆగమాగం చేస్తున్నారు. ఉచితాలు, మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తూ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ రెండు పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అటు రైతులను, నిరుద్యోగులను, మహిళలను మరియు నాణ్యమైన విద్యా, వైద్యం పైన అభివృద్ధి పైన ప్రభుత్వం దృష్టికి పెట్టక ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మన ప్రధాని



నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో గడిచిన 10 ఏళ్లలో లక్షల కోట్ల నిధులు తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం ఇచ్చిన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం. నిజమైన దేశభక్తి, జాతీయ భావాలు ఉన్న ప్రతి పౌరుడు నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి గా ఉండాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మన మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని రామాయంపేట పట్టణ ప్రజలను కోరుతున్నారు.

# రామయంపేట పట్టణ కేంద్రంలో రేపు ఎమ్మెల్యే రోహిత్ పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామంపేట



డాక్టర్ మైనంపల్లి ఎమ్మెల్యే రోహిత్ రావు సోమవారం రామంపేట మండల కేంద్రంలో పర్యటించనున్నారు అనంతరం మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ కార్యకర్తలు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి తెలిపారు ఈ సర్వసభ్య సమావేశంలో కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# కుటుంబ కలహాలతో భర్త సూసైడ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా శివంపేట మండలం గుండ్లపల్లి చెందిన దప్పు కుమార్ వయసు 30 భార్య పుట్టింటికి వెళ్లడంతో భర్త సూసైడ్ చేసుకున్నాడు స్థానికుల సమాచారం మేరకు వారి కుటుంబంలో ఎప్పుడూ గొడవలు జరుగుతూ ఉ ండేవని అతడు తరచు మద్యం తాగి వస్తుండడంతో కొన్ని రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం గొడవపడి భార్య పుట్టింటికి వెళ్ళగా ఇంట్లో ఒంటరిగా ఉంటున్న కుమార్ శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ మేరకు శివంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..

# సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలపై ఘాటుగా స్పందించిన రఘునందన్ రావు.

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు.బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి దుష్ప్రచారం ప్రారంభించారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేసే కుట్ర చేస్తుందని 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మోడీ మారుస్తాడని రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.దేశంలో బీసీలు,ఎస్సీలు,ఎస్టీలపై సర్జికల్ స్ట్రైక్ జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు.అంబేద్కర్ మళ్ళీ పుట్టి వచ్చి రాజ్యాంగాన్ని మార్చాలని చూసినా.మార్చడం జరగదు అని ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పారని రఘునందన్ రావు పేర్కొన్నారు.పదేళ్ల అధికారంలో ఉన్నా రాజ్యాంగం మార్చలేదు.. మళ్ళీ అధికారంలోకి వచ్చినా రాజ్యాంగం మార్చమని రఘునందన్ రావు తెలిపారు.ఇప్పటికీ 106 సార్లు రాజ్యాంగ సవరణ జరిగింది.అందులో మెజారిటీ సార్లు కాంగ్రెస్ హయాంలో జరిగిందన్న విషయం సీఎం గుర్తుపెట్టుకోవాలని గుర్తు చేశారు.సెక్యులరిజం అనే పదం రాజ్యాంగంలో లేకున్నా.. ఇందిరా గాంధీ ఆనాడు రాజ్యాంగంలో చేర్చిందన్నారు. అంబేడ్కర్ ని ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్ పార్టీ.ఆయనికి భారత రత్న ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీకి మనసు రాలేదని తెలిపారు. సీఎం రేవంత్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని దుయ్యబట్టారు.మరోవైపు.. బీఆర్ఎస్ పై రఘునందన్ రావు విరుచుకుపడ్డారు. జై శ్రీ రామ్ అంటే కేసీఆర్, కేటీఆర్ కి నొప్పి ఎందుకు అని ప్రశ్నించారు.జై శ్రీ రాం కాకుండా.జై కేసీఆర్ అనాలా అని విమర్శించారు .కేసీఆర్ వంద అబద్దాలు ఆడితే. రేవంత్ వెయ్యి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చాడని పేర్కొన్నారు.కేసీఆర్,రేవంత్ రెడ్డి అబద్ధాల్లో అవిభక్త కవలలని తీవ్ర విమర్శలు గుప్పించారు.

# సీపీఐ ఎం ఎల్ పార్టీ ఎన్నికల ప్రచార సమావేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక, ఫాసిస్టు బిజెపి పార్టీని ఓడించాలని సి.పి.ఐ (ఎం-ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలంలోని ఖాజాపూర్, తగ్గెల్లి గ్రామాలలో సీపీఐ(ఎం-ఎల్ )మాస్ లైన్(ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మల్లేష్ మాట్లాడారు. 2014, 2019సం.లాలలో జరిగిన ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని, జన్ ధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామని, అనేక వాగ్దానాలను, చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ హామీలను అమలు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. గతంలో లేని జీఎస్టిని ప్రజలు కొనుగోలు చేసే అన్ని వస్తువుల పైనవేసి అధిక ధరల భారాన్ని పేద ప్రజలపై భారం మోపుతోందని దుయ్యబట్టారు. మరోవైపు పెద్ద కార్పోరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలను బిజెపి పార్టీ ఇస్తుందని ఆరోపించారు. బీజేపీ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాదని బడా కార్పోరేట్ల బాగు కోరే పార్టీ అని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, గంగయ్య, మారుతి, గంగారాం, లచ్చారాం, లక్ష్మీబాయి, సరుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒబిసి మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త, యువనాయకుడు, తిరుమల నరేష్ గౌడ్ ఆదివారం ఎన్నికయ్యారు.ఈ నియాకమపత్రం జిల్లాబీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి అదేనుసారం,మండల ఇంచార్జ్ పుప్పాల శివరాజ్,మండల అధ్యక్షులు రామవత్ సురేష్ నాక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భముగా తిరుమల నరేష్ గౌడ్ మాట్లాడుతూ,అధిష్టానం నాపై నమ్మకముంచి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు. నావంతుగ మండలములో బీజేపీ పార్టీ బలోపేతానికి,మస్ఫూర్తిగా కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు,మాక్లూర్ మాజీ సర్పంచ్ అనిల్ కులకర్ణి, బూత్ అధ్యక్షులు అన్నగౌడ్ హన్మగౌడ్, మండల బీజేపీ ఉపాధ్యక్షులు రవి యాదవ్ , బ్యాగరి నర్సయ్య,గొల్ల రాములు, బిజెపిమండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినం

## మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి



థమ్స్ అప్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లాలో సోషల్ మీడియా పై మరియు సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిలువ ఉంచినట్లు మెదక్ ఎస్పీ బి బాలస్వామి తెలిపారు. ఎన్నికల నియమా నియా వలనే జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు కావున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి పోలీస్ శాఖ ఆధ్వర్యంలోసోషల్ మీడియా మానిటర్ ఇన్ సెంట్రల్ ఏర్పాటు చేసి పరివేక్షణ చేస్తున్నామన్నారు. కాబట్టి అందరూ బాధ్యతతో మెలగాలని ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఒక జాగ్రత్త ఉండాలని మతపరమైనటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే వాక్యాలు సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేయకూడదని తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన బిజెపి సీనియర్ నేత బొమ్మనీ మల్లేశం

## కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట:



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన బిజెపికి చెందిన సీనియర్ నాయకులు బొమ్మని మల్లేశం ఆదివారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చప్పేట ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పదుకో బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాజా రమేష్, కాకిరాజయ్య పాల్గొన్నారు

TIMES OF VARTHA (29-04-24)F_times of varha main (13-2).qxd 4/29/2024 6:18 AM Page 4



# స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం వారిచే ఉచిత వేసవి శిక్షణ శిబిరములు



టైమ్స్ అఫ్ వార్త సంస్థాన్ - నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం ఆధ్వర్యంలో జిల్లా యువజన,క్రీడల శాఖ సంయుక్తంగా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు నిర్వహించబడుతుంది.శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా మైదానమును స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఉప్పల రవికుమార్,తో కలసి మైదానమును పరిశీలించడం జరిగినది.స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ప్రతి సంవత్సరము తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఈ సంవత్సరం నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు వయస్సు 14 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత వేసవి శిక్షణ శిబిరమును టైక్వాండో క్రీడను, యోగాను18 సంవత్సరాల లోపు పిల్లలకు వాలీబాల్ క్రీడలో ఉచితంగా మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు శిక్షకులచే పిల్లలకు నేర్పించబడుతుంది.కావున మండల కేంద్రంలోని 18 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాలకు వేసవికాలం సెలవులు దృష్ట్యా పిల్లలకు క్రీడలపై ప్రాధాన్యం కల్పించాలని ఇటువంటి ఉచిత శిక్షణ కేంద్రం లను వినియోగించుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు చరవాణి వైపు అలవాటు పడకుండా క్రీడల పై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించి,స్పోర్ట్స్ క్లబ్, నారాయణపురం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరమును మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని,శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత శిక్షణ పొందిన బాల బాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఉప్పల రవికుమార్,సభ్యులు రాపర్తి సందీప్,చిలువేరు రాజు, గొల్లూరి యశ్వంత్ సాగర్, సికిలమెట్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కొరకు భాజపా నాయకుల ఎన్నికల ముమ్మర ప్రచారం....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గర బిబి పటేల్ కి మద్దతుగా బిజెపి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీజేపీ ప్రభుత్వ హయాంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి మహోన్నతమైనటువంటి ఈ పనికి ఆహార పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ పథకాన్ని ప్రభుత్వాలు కొనసాగిస్తూ నేటి ప్రధాని నరేంద్రమోడీ మహోన్నతమైన ఆలోచనలతో ఉపాధి హామీ పథకం గా మార్చి 300 రూపాయల కూలిని అందిస్తున్నటువంటి ఘనత నరేంద్ర మోడీ తోనే అన్నారు. మరొక్కసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఈ పథకాన్ని కొనసాగించడమే కాకుండా కూలిని మునుముందు కూడా పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వర్ని మండల అధ్యక్షుడు ఇల్తెం శంకర్, జనరల్ సెక్రెటరీ రమేష్, మాజీ ఎంపిటిసి దావుగారి డాకయ్య,ముత్యాల సాయిబాబా, మండల కోవర్డినేటర్ పబ్బా శేఖర్,చీకట్ల రాజు, రాజాసింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్

నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,అక్బర్,గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి,వీరమల్ల వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి,కత్తుల హరికృష్ణ,బోయ అనిల్ కుమార్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలి మతతత్వ రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించండి

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, కట్ట రమ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మతతత్వ రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, కట్ట రమ అన్నారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్. ఆర్ భవన్, కోటగల్లిలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, కట్టా రమ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులపై ఐటి, ఈడి, సీబీఐలను ప్రయోగించి భయానకాన్ని సృష్టిస్తున్నదన్నారు. అవినీతి పేరుతో భయపెట్టి తన పార్టీలో చేర్చుకుంటుందన్నారు. లేదంటే ప్రతి పక్ష ముఖ్యమంత్రులు, మంత్రులపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. మణిపూర్లో సంవత్సర కాలంగా మత విద్వేష మంటలు చెలరేగి 200 మందికి పైగా ప్రజలు హత్యలకు గురైనా ప్రధాని స్పందించలేదన్నారు. అదాని, అంబానీలకు మొత్తం దేశాన్ని, దేశ సంపదను అప్పగిస్తున్నారన్నారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం సరఫరా చేస్తూ వికసిత భారత్ అనడం సిగ్గుచేటన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, అందుకోసం పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, పి. రామకృష్ణ జిల్లా నాయకులు దేవారం, వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న, మల్లేష్, సురేష్, సుధాకర్, సాయగౌడ్, సత్తెక్క, గంగాధర్, మురళి, కిషన్, రమేష్, కిషన్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని మాతా శిశు సంక్షేమ కేంద్రం ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేయడంతో నిండు ప్రాణాలు కాపాడే అవకాశం వస్తుంది కాబట్టి యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదాన శిబిర ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రక్తదానం చేయాలనుకునే ఆసక్తి గల యువకులు ..73 86 96 56 01.. నెంబర్ కు కాల్ చేసి చెప్పగలరని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం భోజన వసతి సైతం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# 138వ మేడే ను జయప్రదం చేయండి

### కార్మిక వర్గానికి ఐఎఫ్టియు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో నిర్వహించుకునే మేడేను జయప్రదం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 138వ మేడే ను జయప్రదం చేయాలని ఎన్. ఆర్. భవన్, కోటగల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే అన్నారు. 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా వెట్టీ చాకిరికి వ్యతిరేకంగా, 8 గంటల పని కోసం కార్మిక వర్గం మహత్తర పోరాటం చేసిందన్నారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు 8 గంటల పనిదినం అమలైందన్నారు. కానీ నరేంద్రమోడీ ప్రభుత్వం 8 గంటల పది దినాన్ని రద్దుచేసి, 12 గంటల పని నిబంధనను తీసుకొచ్చిందన్నారు. కార్మికులు సాధించుకున్న మొత్తం 44 చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి, కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనీ, కానీ కార్మికులకు కనీస వేతనాలు అందించడంలో పాలకవర్గాలు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. 8 గంటల పనివిధానం కోసం, కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనాలు అమలు కోసం, మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని, జిల్లావ్యాప్తంగా కార్మిక లోకం మేడేను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శులు బి. మల్లేష్, ఆర్. రమేష్, జిల్లా నాయకులు డి. కిషన్, మురళి, సాయరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ పోరు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ కాంగ్రెస్‌లో వర్గ పోరు భగ్గుమంది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి తీరుపై నాయకులు మండిపడ్డారు. సీనియర్ నాయకుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఏమిటని నిలదీశారు. తమకు కనీస సమాచారం లేకుండా కొందరిని పార్టీలోకి చేర్చుకొని వారికి పదవులు అంటగట్టడం ఎంతవరకు సమంజసం అంటూ మాజీ జెడ్పిటిసి అంబర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మండిపడ్డారు. చందూర్ లో నిర్వహించిన పార్టీ సమావేశానికి ఏనుగు రవీందర్ రెడ్డి హాజరయ్యారు, టిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికే పదవులు ఇవ్వడంపై అమర్ సింగ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమకు సమాచారం ఇవ్వకుండా ఇష్ట రాజ్యాంగ గ్రామంలోకి వచ్చి మా మధ్య గొడవలు పెడుతున్నారని నిలదీశారు. గ్రామానికి వచ్చినప్పుడు సీనియర్లను ఎందుకు పిలువ లేదంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ లోకి ఎలా చేర్చుకుంటారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరగంటసేపు రవీందర్ రెడ్డి, అంబర్ సింగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.



ఇలా పార్టీలోని వర్గ పోరు బయటపడడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయా అంశంగా మారింది.

# చందూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రం గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా మోత్రె సైదు, ఉపాధ్యక్షులుగా పసుపు సంజీవ్, కార్యదర్శిగా గుర్రాల సాయిలు ఎంపిక చేయడం జరిగినట్లు వారు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# సాహస బాలుడికి సలామ్!

ప్రమాదకర స్థితిలో ఉన్న ఆరుగురి ప్రాణాలు కాపాడటానికి 15 ఏళ్ల బాలుడు సాయిచరణ్ చేసిన ఈ సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. బాలుడి తెగింపు, ప్రదర్శించిన ధైర్య సాహసాలు యువకులకు స్ఫూర్తిగా నిలుస్తాయని సిఎం కొనియాడారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం బాలుడి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో కలిశారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి బాలుడిని సన్మానించారు. కాగా, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామకు చెందిన సాయిచరణ్ ఇటీవలే పదో తరగతి పూర్తి చేశాడు. ఈ నెల 26వ తేదీన షాద్‌నగర్ నందిగామలోని స్థానిక ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగింది. తన స్నేహితుడి తల్లి అదే కంపెనీలో పని చేస్తుండడంతో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే సాయిచరణ్ అక్కడకు చేరుకున్నాడు. ఈ క్రమంలోనే అక్కడ నాలుగో అంతస్తులో చిక్కుకున్న కొందరిని రక్షించాడు. అతడు చూపిన ధైర్యసాహసాలకు ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, డిసిపి నారాయణరెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే శంకర్ రూ. 5 వేలు రివార్డుగా ఇవ్వగా తీసుకోవడానికి బాలుడు నిరాకరించినట్లు తెలిసింది.

TIMES OF VARTHA (29-04-24)F_times of varha main (13-2).qxd 4/29/2024 6:18 AM Page 5



# కార్మిక వర్గాన్ని చైతన్యపరిచేందుకు శిక్షణ తరగతులు

## శిక్షణ తరగతులు కార్మిక వర్గానికి ఉపయోగకరం

## ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని చైతన్య పరిచేందుకు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ తరగతులు నూతన కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగం పడతాయని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఏఐటియుసి మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచిల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు ఆదివారం పట్టణంలోని ఎల్లందు క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయం సెషన్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూర్జువ ట్రేడ్ యూనియన్లకు, విప్లవ సంఘమైన ఏఐటీయూసీకి ఉన్న ప్రాముఖ్యతను యూనియన్ ప్రతినిధులకు వివరించారు. అనంతరం వక్త డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, కులం, మతం, మతోన్మాదం, రిజర్వేషన్లు కేంద్రంలో అమలవుతున్న హిందుత్వం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం రిటైర్డ్ పర్సనల్ అధికారి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు రావాల్సిన టెర్మినల్ బెనిఫిట్స్, కార్మిక యాక్ట్, కార్మికులకు వచ్చే వార్నింగ్ లెటర్స్, చార్జ్ షీట్లపై ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే అంశాలను విశదీకరించారు. కార్మిక హక్కులను, చట్టాలను కాపాడేది కేవలం ఏఐటీయూసీ మాత్రమే అని స్పష్టం చేశారు. అనంతరం సాయంత్రం జరిగిన శిక్షణ తరగతులకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాయంత్రం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో వక్త సింగ్ నరసింగా రావు మాట్లాడుతూ, మేడే విశిష్టత, కార్మికులు, కార్మిక చట్టాలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక హక్కులను ఏ రకంగా కాపాడుకోవాలి తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. మరొక వక్త ఎండి యూసఫ్ మాట్లాడుతూ, సమాజ పరిణామ కారణంలో మార్క్సిస్టు తత్వశాస్త్రం, మూల సూత్రాల తదితర వాటిని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా యూనియన్ నాయకుడు ఎండి అక్బర్ అలీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఆర్నకొండ ఆంజనేయులు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్, ఇప్పకాయ లింగయ్య, తిరుపతి గౌడ్, కంది శ్రీనివాస్, సీనియర్ నాయకుడు చిప్ప నరసయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, మైన్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ సిబ్బంది, అన్ని కేటగిరీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐబిఎస్ఎస్ నసురుల్లాబాద్ మండల ప్రెసిడెంట్ బలరాం సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం బొప్పస్ పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రెసిడెంట్ బలరాం సింగ్ ఆదివారం యువనాయకులు నరేష్ రాథోడ్ ఇంటి వద్ద బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలను చూసి, అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు పార్టీ లో చేరుతున్నట్టు బలరాం సింగ్ తెలిపారు. నసురుల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నందు , టీపీసీసీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకొండ భాస్కర్, మాజీ ఎంపీపీ బజ్జ నాయక్, మంత్రి గణేష్, తదితరులు, ఉన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన వెంకటపూర్ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని వెంకటపూర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, వార్డు సభ్యులు జాడి తిరుపతి, సల్లూరి వెంకటస్వామి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టె సంపత్ కుమార్, శీలం చిన్నయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే వివేక్ నివాసంలో వీరికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తన తనయుడు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపుకు కృషి చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పార్టీ మండల నాయకులు బానోతు నీలయ్య, మరాఠీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల పట్టణ యువజన అధ్యక్షుడు బింగి ప్రవీణ్, నస్పూర్ పట్టణ యువజన అధ్యక్షుడు చెల్ల విక్రమ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరారు. వీరికి బిజెపి ఎస్సీ మొర్చా జాతీయ కార్యదర్శి సోగాల కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ లు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ను సన్మానించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మంచిర్యాల పట్టణానికి ఆదివారం విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి లు శాలువాతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాల కొక్కిరాల సురేఖ ల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి దంపతులను కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వలన ఆటో డ్రైవర్ల జీవితాలు దుర్భరంగా మారాయని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లును, వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ యూనియన్ నాయకుడు మేడి రాజు కోరారు. ఈ మేరకు మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ గుప్తా మున్షి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్ ఆదాయానికి గండి పడిందన్నారు. ఆదాయం లేకపోవడంతో ఆటో డ్రైవర్లు రోజువారి ఫైనాన్సు, ఆటో నెల వారి కిస్తీలు, అప్పులు కట్టలేక, భార్య, పిల్లలను పోషించలేక నరకయాత్ర అనుభవిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, 10 వేల రూపాయలు ఉన్న ఆటో ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని, ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మహిళకు ఉచిత ప్రయాణ పథకం వలన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకొని, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దాసరి రాజకుమార్, దండిగారి శ్రీకాంత్, పొట్ట మధుకర్, ఎస్కే గౌస్, గోగు శంకర్, బొల్లు రవి, రేకుల కుమార్, పాయింట్ రవి, దాసరి వినోద్, రాము, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 14 లో గోల్డ్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



కోదాడ మోతె ఆదివారం మండల కేంద్రానికి చెందిన అప్పల సైదులు శైలజ దంపతుల కుమారుడు అప్పల వరుణ్ ఇటీవల జరిగిన అండర్ 14 లో వంద మీటర్ల పరుగు పందెంలో తన సత్తా ను చాటి రాష్ట్ర స్థాయిలో మోతె మండలానికి పేరు తేవడం తో మండల ప్రజలు గ్రామంలో బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తు పలువురు ప్రశంశలు అందిస్తున్నారు భవిషత్ లో ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేసి మరింతగా అభివృద్ధి చెందాలని పలువురు కోరుతున్నారు

# బారాస జెండాను ఆవిష్కరించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైల్స్ ఆప్ వార్త - బాన్సువాడ:

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో గులాబీ జెండాను ఎగురవేసిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం తన సందేశంలో.... బారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.2001 ఏప్రిల్ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా పార్టీ ఆవిర్భవించిందిగత పదేళ్లలో పార్టీకి, మాకు అండగా ఉంటూ, ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ కార్యక్రమాలు నడుపుతున్న పార్టీ యంత్రాంగానికి నా తరుపున, పార్టీ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను.వారి సేవలు అమోఘం. బలం, బలగం వెనుక ఉంటేనే ఏమైనా సాదించగలుగుతాం. శ్రేణులకు పార్టీపై విశ్వాసం, శ్రద్ధ ఉన్నాయి.తెలంగాణ ప్రజలకు బారాస పార్టీ అంటే ఒక భరోసా.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001 లో కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమానికి అంకురార్పణ జరిగింది.ఉద్యమాలు, పోరాటాలు, అనేకమంది త్యాగాల ఫలితంగా కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నాం. జూన్ 2, 2014 నాడు అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అతి తక్కువ సమయంలో దేశంలో మరే రాష్ట్రం చేయనంత అభివృద్ధిని, పనులను చేసి చూపించాం.చేతలలో, ఆచరణలో చేసి చూపించిన వ్యక్తి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షాలు, ఆశలకు అనుగుణంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసింది. అన్ని వర్గాల వారిని ఆదుకున్నాం. బారాస పదేళ్ళ పాలనలో ప్రవేటు రంగంలో 17 లక్షల ఉద్యోగాలు కల్పించాం. బారాస పార్టీ తెలంగాణ రాష్ట్రంలో, బిజేపి కేంద్రంలో ఒకేసారి 2014లో అధికారంలోకి వచ్చాయి.గత పదేళ్ళలో రైతుల కోసం బిజేపి ఏం చేసింది, యువకులు, వృద్ధుల కోసం ఏం చేసిందో చెప్పాలి.రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని మోడీ చెప్పారు. ఎక్కడా లేదు. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ఇంతవరకు లేదు.పంజాబ్, హర్యానా రైతులు ఇంకా ధర్నాలు చేస్తున్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని హామీ ఇచ్చారు. నల్లధనం తెస్తానని చెప్పారు. ఏమీ లేదు.పక్కన ఉండే ఆదాని, అంబానీ లకు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. కానీ రైతులకు మాత్రం చేయలేదు.కేంద్రం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం ఏం నిధులు ఇచ్చిందో మోడీ చెప్పాలి.అంతేకానీ మైకులు పట్టుకుని ఇది చేసాం, అది చేసాం అని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. బారాస ప్రభుత్వం మాత్రమే తెలంగాణ రాష్ట్ర రైతులకు మేలు చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇంకా ఎక్కువ ఇస్తారని మొన్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలు ఆశపడ్డారు.ఆగస్టు 15 లోగో రైతులకు రుణమాఫీతో పాటుగా ఆరు హామీలను అమలు చేస్తే శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని నిన్న హరీష్ రావు అమరవీరుల స్థూపం దగ్గరకు వెళ్ళిండు.తను ఇచ్చిన హామీల అమలు పట్ల తనకు నమ్మకం లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావు చాలెంజ్ ను స్వీకరించలేక పోయిండు.ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. కోపం కలిగితే కింద పెడతారు, ప్రేమ కలిగితే మీద పెట్టుకుంటారు, అభిమానిస్తారు. తిరిగి ఆ రోజులు వస్తున్నాయి. తెలంగాణ ప్రజలకు బారాస పార్టీపై విశ్వాసం ఉన్నది.మా పని మేము చేసుకుంటూ ముందుకు పోతాం, ఎవ్వరికీ భయపడేది లేదు. ఎక్కడా తగ్గేది లేదు. తెలంగాణ అభివృద్ధి కోసం మా ఊపిరి ఉన్నంత వరకు పని చేస్తాం. ప్రజల కోసం అంకితం అవుతాం అని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మున్సిపల్ కౌన్సిలర్లు, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి ,మాజీ బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ నర్రె నర్సింలు, బాన్సువాడ బారసా మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పట్టణ ప్రధాన నార్ల ఉదయ్ కుమార్ గుప్తా తో పాటు నాయకులు ఎజాస్, తదితరులు, పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకులు సాయికుమార్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిన్న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన నస్రుల్లాబాద్ మండల బీజేవైఎం మాజీ అధ్యక్షులు సాయికుమార్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గె . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పడే అవసరాలకు ఆదుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మలేరియా దినోత్సవ ప్రత్యేక ర్యాలీ

టైమ్స్ అఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

అంతర్జాతీయ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని ఆర్వపల్లి వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ మలేరియా హాని కలిగించే ఆడ అనాఫిస్ దోమలు మన ఇంటి పరిసరాల నీరు నిల్వ స్థావరాలలో పెరిగి రాత్రి పూట కుట్టడం జరుగుతుందని ఈ దోమ కుట్టడం వలన ఎక్కవగా ప్లాస్మోడియా ఫల్సిపారం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం,రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండ చూసుకోవాలని ప్రతీ వారానికి ఒకసారి పూల కుండిలలో,టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమ తెరల వాడకం,ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని,పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030 వరకు ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించడానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్,గౌతమి,వాణీ వీరయ్య, ప్రసాద్,సైదమ్మ, సరస్వతి,జ్యోతి,నాగరాణి, శకుంతల,శ్వేత,గిరిజ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-04-2024


# కార్మికులను బానిసలుగా మార్చాలని చూసే బిజెపిని ఓడించండి



### ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించండి

### ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ఇండియా కూటమి బలపరిచిన పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే కుట్రలకు నాయకత్వం వహిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సింగరేణి ఎస్ అండ్ పిసి ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశం యూనియన్ డివిజన్ అధ్యక్షుడు గంట రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ,కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం దేశ సంపదకు సృష్టికర్తలు కార్పొరేట్లు అంటూ ఎర్రకోట నుండి ఇచ్చిన పిలుపే కార్మిక వర్గంపై తనకున్న నిర్లక్ష్యాన్ని తెలియజేసిందని ఆరోపించారు. ఆ పిలుపును అమలుకై పది సంవత్సరాల నుండి దేశ సంపదను మొత్తం వివిధ రూపాల్లో కొల్లగొడుతూ, కార్పొరేట్ల ఖజానాను నింపుతూ, దేశ ఎదుగుదలకు కార్పొరేట్ల ఆస్తులు పెరగడమే సూచికగా దేశ ప్రజలకు చూపిస్తున్నాడని విమర్శించారు. అదే విధంగా మొత్తం కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేయడానికి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో కార్పొరేట్ల అనుకూల లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. లెబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గానికి 12 గంటల పని విధానం, పని భద్రత లేకపోవడం, కనీస వేతనాల అమలు కాకపోవడం మొత్తంగా బానిసత్వంలో కార్మిక వర్గాన్ని కార్పొరేట్ల దయ దక్షిణ్యాల పైన ఆధారపడే పరిస్థితిలోకి తీసుకుపోడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతూ, బడుగు బలహీనవర్గల ప్రజలకు ఉండే రిజర్వేషన్లను సైతం తొలగించే చర్యలు ప్రధాని నరేంద్ర మోడీ చాలా ముమ్మరంగా చేస్తున్నాడని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని సైతం లేకుండా చేసి, దాని స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని, 400 సీట్లు అంటూ ప్రచారం చేసుకోవడం జరుగుతుందన్నారు. భూమి లోపల దొరికే ఖనిజాల నుండి మొదలుకొని అంతరిక్షం వరకు దేశంలోని ప్రతి సహజ వనరులను కార్పొరేట్ల కబంధ హస్తాలకు అందించడంలో రెడ్ కార్పొరేట్ పరుస్తున్న బిజెపి మోడి ప్రభుత్వానికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన విధంగా గుణపాఠం చెప్పాలని, దేశంలోని వివిధ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలతో సహా ఇండియా కూటమిగా ఏర్పడి బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని లక్ష్యంతో ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కమిటీ కార్యదర్శి జిల్లా రాజు, కోశాధికారి దాసరి నరేష్, సహాయ కార్యదర్శి దుర్గం రవీందర్, కమిటీ సభ్యులు కూకట్ల శ్రీనివాస్, ఆర్ సుదర్శన్, చిప్పకుర్తి వెంకటేష్, మంద సతీష్, చిల్ల శంకర్, డి శ్రీనివాస్, ఆర్ తిరుపతి, యు మొగిలి, పి రాజు, కే శ్రీనివాస్, ఏ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

### మరో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**



స్నేహితుల సరదా ఇద్దరు ప్రాణాలను బలి తీసుకుంది. వారి తల్లిదండ్రులకు తీరని పుత్రశోకాన్ని మిగిల్చింది. 20 సంవత్సరాలు వయస్సు కూడా నిండని ఆ విద్యార్థుల అనాలోచిత నిర్ణయాలతో తిరిగిరాని అనంత లోకాలకు వెళ్ళిపోయారు. అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ వీరభద్ర కాలనీకి చెందిన లగోని కృతిక్ గౌడ్ (14) హయత్ నగర్ లోని రామాంజనేయ స్కూల్లో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థి వల్లపు చరణ్ (14) ఇంటర్ చదువుతున్న వల్లపు సాయి గోపి (17) 9వ తరగతి చదువుతున్న సిరివెల్లి పవన్ (14) 8వ తరగతి చదువుతున్న రాచూరి సాయి చరణ్ (13) వీరందరూ కలసి వల్లపు సాయి గోపి కారును(టీజీ 07 ఏ 1323) తీసుకువచ్చి స్వయంగా నడుపుతూ హయత్ నగర్ లోని సాయి సూర్య నగర్ నుండి మిత్రులందరికీ కలసి సంఘీ టెంపుల్ కు బయలుదేరి వెళుతుండగా మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో మొండికుంట ఉమరా□న్ గూడ గ్రామ పరిధిలోని కోహెడ పండ్ల మార్కెట్ వైపు మట్టి రోడ్డు వద్దకు రాగానే పల్లపు సాయి గోపి కారును అతి వేగంగా నిర్లక్ష్యంగా నడపడంతో అదుపుతప్పిన కారు ప్రక్కనే ఉన్న డివైడర్ను ఢీ కొట్టి పల్టీలు కొడుతూ రోడ్డు పక్కకు పడిపోయింది. విషయం తెలుసుకున్న స్థానికులు 108 సమాచారం అందించి నీలాద్రి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు కృతిగౌడ్, వల్లపు సాయి గోపి మృతి చెందడం జరిగింది వైద్యులు తెలిపారు. మరో ముగ్గురు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు లగోని కృతిక్ గౌడ్ తండ్రి లగ్గొని శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు అబ్దుల్లాపూర్మెట్ ఎస్సై ఎల్ రమేష్ నాయక్ తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



ఆదివారం ఉదయం చందనగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ గేటెడ్ కమ్యూనిటీలో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు.సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి

- కూకట్ పల్లి 121 డివిజన్లలో భారీ రోడ్డు షో, పార్టీ కార్యాలయం ప్రారంభం..
- రెండు పార్టీలు ఒక్కటై ప్రజలను వంచిస్తున్నారు
- కాంగ్రెస్ వస్తే కులగణన చేస్తాం
- మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేంధర్ రెడ్డి

**టైమ్స్ అఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్పల్లి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో తెరవెనుక లోపాయకారి ఒప్పందం చేసుకొని ప్రజలను వంచిస్తున్నాయని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కూకట్పల్లి 121 డివిజన్లో భారీ రోడ్డుషో నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిసి బీజేపీ అభ్యర్థి ఈటెల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒక్కటై కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ప్రతీ ఎన్నికల సమయంలో బయటకు తిట్టుకుంటూ లోపల మాత్రం కలిసి ఉంటారని అన్నారు. ఈ రెండు పార్టీలకు ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు ఇండియా కూటమితో ఏర్పడే కేంద్ర ప్రభుత్వం నుంచి పాంచ్ న్యాయ్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మల్కాజిగిరి ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకు ముందు రెయిన్ బో విస్టాలో ఓటర్లతో బ్రేక్ ఫాస్ట్ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రంలో డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ , వినయ్ రెడ్డి, గొట్టిముక్కల దేశాలు, భీమ్రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకట్, మేకల రమేష్, సత్యం శ్రీరంగం, గోవింద్ గౌడ్, వినయ్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కృష్ణవేణి వెంకటరావు, పుష్ప రెడ్డి, మైఖేల్, కృష్ణంరాజు, అరవింద్ రెడ్డి, మోయిజ్, రఘు, అక్బర్ లక్ష్మణ్, భాష, నాగిరెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బిజెపి తోడుదొంగలు..

### కూకట్ పల్లి లో జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం : బండి రమేష్

### తనను గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాను :సునీత మహేందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూకట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హెూరెత్తింది మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి కూకట్పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి, తదితర నాయకులు ముందుండి ప్రచారాన్ని నిర్వహించారు పాదయాత్రలు ఇంటింటి ప్రచారం కరపత్రాలు పంపిణీ వాహన ర్యాలీలతో ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గం మొత్తం కలిసి తిరిగారు పార్టీలో చేరికలతో పాటు ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించడం వ్యక్తిగతంగా ఓటర్లను అభ్యర్థించడం చేశారు ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ లక్ష ఓట్ల మెజార్టీతో తాను గెలవనున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ బిజెపి తోడుదొంగలని విమర్శించారు. ఆ రెండు పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై ఆమె మండిపడ్డారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి లో కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు. తనను గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. రెయిన్బో విస్టాలో ఓటర్ల తో కలిసి బ్రేక్ఫాస్ట్ చేశారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఒకే పార్టీ ఉండడం ద్వారా అభివృద్ధికి అధిక నిరుద్యోగులు కేటాయింప చేసుకోవచ్చన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం అన్ని స్థానిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో మూసాపేట్ లోని మరో చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం ,నాగిరెడ్డి తూము వేణు, గొట్టిముక్కల దేశాలు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, భీమ్ రావు, సేరి సతీష్ రెడ్డి , పుష్ప రెడ్డి , ప్రవీణ్ , కృష్ణ రాజ్ పుత్ , రేష్మ, కృష్ణవేణి, గోవింద్, లక్ష్మణ్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,మహిళ నాయకురాలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తాం..

### కాంగ్రెస్ లో చేరిన మత్స పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సంజయ్ బాబు

**టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:**



చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా మత్స పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాశం సంజయ్ బాబు ఆదివారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంజయ్ బాబుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లక్కారం గ్రామ సర్పంచ్ గా పనిచేసిన సంజయ్ బాబు కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు నిర్వహించారు. కొన్ని కారణాలతో గత మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విడారు. ప్రజల ఒత్తిడి మేరకు మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సంజయ్ బాబు చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయన చేరిక పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరబాబు ఆల్మట్టి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విజయం కోసం కృషి చేస్తామని వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆదేశాల మేరకు ఆయన భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు.

TIMES OF VARTHA (29-04-24)F_times of varha main (13-2).qxd 4/29/2024 6:19 AM Page 7



## ఘర్ ఘర్ పే బీజేపీ

### ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్ లోని కాలనీల్లో నిర్వహించిన ఘర్ ఘర్ పే బీజేపీ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులను భారతీయ జనతా పార్టీని ఆదరించాలని, అవినీతి మచ్చలేని మనిషి ఈటల రాజేందర్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్, వివిధ శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి గెలిపే ధ్యేయం



### బాలాజీనగర్ డివిజన్ లో 3వ రోజు ఇంటింటి ప్రచారం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, బాలాజీనగర్ డివిజన్లోని హ్యాబీబ్ నగర్, ఆంజనేయ నగర్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి, సీనియర్ నాయకులు హరినాథ్, సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్ ఖాదీర్, యాదుల్, రషీద్, షరీఫ్, అహ్మద్, అనిత, లక్ష్మి, అన్నపూర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ల రంగంలో నెం 1గా నిలిచిన స్వామి ఎంటర్‌ప్రైజెస్

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్



చౌటుప్పల్‌లోని సీ.ఆర్.ఐ పంపుల డీలర్ స్వామి ఎంటర్‌ప్రైజెస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి నల్గొండ జిల్లాలో నెం. 1 స్థానాన్ని కైవసం చేసుకుంది, తెలంగాణలోని మొదటి 10 స్థానాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. సీ.ఆర్. ఐ పంపుల చైర్మన్ శ్రీ సౌందరరాజన్ గారు సంతకం చేసిన ప్రతిష్టాత్మక ప్రశంసా పత్రాన్ని జోనల్ మ్యానేజర్ శ్రీ మధుసూదన్ గారు, తెలంగాణ మ్యానేజర్ శ్రీనివాస్ గారు, ఎక్జిక్యూటివ్ సునీల్ గారు అందించారు. డీలర్ శ్రీ నలపరాజు దీపక్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ, "రైతులకు శ్రద్ధతో సేవ చేయడమే మా ప్రాథమిక లక్ష్యం. మా వినియోగదారులకు అగ్రశ్రేణి ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా వ్యవసాయం,గృహ రంగాలలో నీటి పరిష్కారాలను విప్లవాత్మకంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. రైతులు మాపై ఉంచిన అచంచలమైన నమ్మకమే మా విజయానికి నిదర్శనం. అసమానమైన ఉత్పత్తులు, సేవలను అందించడానికి మా ప్రమాణాలను మరింత పెంచడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ అత్యుత్తమ విజయం మా కస్టమర్ల తిరుగు లేని మద్దతు, మా సిబ్బంది అంకితభావం పంపుల అధికారుల సపోర్ట్ వల్ల సాధ్యపడింది అని అన్నారు.

## పంచాయతీ కారోబార్‌కు మెమో జారీ..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ పంచాయతీలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న లింగంకు బోధన్ ఎంపిడీవో మెమో జారీ చేశారు. పైసలిస్తేనే ఆసరా ఫించన్ ఇస్తానంటూ డబ్బులు డిమాండ్ చేశాడని లబ్ధిదారులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆరోపణల నేపథ్యంలో బోధన్ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ కారోబార్ లింగంకు నోటీసులు జారీ చేసి మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని సూచించారు.

## 'బాన్సువాడ' పలు మండలాలలో బారాస రోడ్ షో

### కార్నర్ మీటింగ్లలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా, చందూరు, వర్ని మండల కేంద్రాలలో జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. బారాస ప్రభుత్వంలో కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు అడిగిన పనులన్నీ మంజూరు చేశాను, నిధులను కేటాయించాను.మోస్రా, చందూరులను నూతనంగా మండలాలుగా ఏర్పాటు చేయించాను.మోస్రా మండల కేంద్రం ప్రధాన రహదారిని రూ. 8 కోట్లతో నాలుగు వరసలుగా విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించాను.బాన్సువాడ నియోజకవర్గంలో రైతులు పుష్కలంగా పంటలు పండించి మంచిగా బతకాలని ఎప్పుడూ కోరుకుంటాను.యాసంగి పంట అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్ళు వృదాగా పోకుండా కాపాడాను. వచ్చే వానాకాలం పంటకు జూన్ నెలలోనే నీళ్ళు విడుదల చేయిస్తాను.బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించుకున్న పేద లబ్ధిదారులకు బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను.ప్రభుత్వం మారిన తరువాత పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంత్రిని కోరితే ఆయన అంగీకరించారు. తరువాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్



నాయకుడు ఆ మంత్రి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పారట. బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 30 కోట్ల బిల్లులను ఇవ్వడం లేదు.నన్ను నమ్ముకుని పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారు. వారి బాధ నేను చూడలేను.పార్లమెంట్ ఎన్నికల లోపు బిల్లులు రాకపోతే మే 13 ఓటింగ్ తరువాత లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాను.అయినా ప్రభుత్వం స్పందించక బిల్లులు ఇయ్యకపోతే అమరణ నిరాహారదీక్ష చేస్తాను, అవసరమైతే ప్రాణత్యాగం చేస్తాను.పాలిచ్చే బర్రెకు గడ్డి వెయ్యాలి కాని గొడ్డు బర్రెకు కాదు. అదేవిధంగా పని చేసే వారికే ఓటు వేయాలి. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మీకు అందితే అందరూ కాంగ్రెస్ కే ఓటు వేయండి. లేకపోతే బుద్ధి చెప్పండి.రైతుబంధు ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు. ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బిజెపి లో ఉన్న బిబి పాటిల్ తెలంగాణ ఉద్యమంలో కేసీఆంతో నడిచిన వ్యక్తి అనీల్ కుమార్ . మే 13 న జరిగే ఓటింగ్ లో అందరూ కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఓటర్ మహాశయులను వేడుకున్నారు. బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ మాట్లాడుతూ... ఎంపీ గా అవకాశం ఇవ్వండి, మీకు సేవ చేస్తాను.మీ గొంతై ప్రజా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తా. ఇంతకు ముందు 10 సంవత్సరాలు ఎంపీ ఉన్న వ్యక్తి, అంతకు , 5 ఏళ్ళు ఉన్నవారు ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి గెలిచి అధికారంలోకి వచ్చింది.ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమల ఏర్పాటు చేయిస్తాను.నూతన రైల్వే ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నా అని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తోపాటు ఆయా మండలాల, గ్రామాల, బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

### భువనగిరి పార్లమెంట్ రూపురేఖలు మారుస్తా : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని సోషల్ జస్టిస్ ఆఫ్ ఇండియా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ప్రముఖ న్యాయవాది, రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా అయన నామినేషన్ వేసిన సందర్భంగా ఆర్ కె నగర్ లో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం తరిగొప్పుల మహేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్, మైనారిటీ సంఘం నాయకులు పాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సోషల్ జస్టిస్ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థి తరిగొప్పుల మహేందర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.విద్యావంతుడు, మాజీ జర్జిగా ఉన్నత పదవులు పొంది నేడు భువనగిరి పార్లమెంట్ అభ్యర్దిగా ఎన్నికల బరిలో నిలవడం పట్ల సంతోషం గా ఉందన్నారు.ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి, సమాజం పట్ల మక్కువ మంచి సేవాబావ గుణం ఉన్నా వ్యక్తి సమాజంలో మంచి పేరు ప్రాఖ్యతలు ఉన్నా తరిగొప్పుల మహేందర్ కు క్రిస్టియన్, మైనారిటీ సంఘాల తరుపున తమ మద్దతు తెలుపుతున్నమ్మన్నారు. మంచి నాయకుడి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. తరిగొప్పుల మహేందర్ మాట్లాడుతూ భువనగిరి



పార్లమెంట్ లో ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే భువనగిరి రూపురేఖలు మారుస్తానని ఇండ్లు లేని వారికీ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు వస్తున్నారు పోతున్నారు తప్పా ప్రజలకు చేసిందేమి లేదన్నన్నారు.ఈ కార్యక్రమం లో తరిగొప్పుల అమరేందర్,లక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

## రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ మానస గార్డెన్ నుండి హరిజన బస్తి కటికొనికుంట,కుమ్మరి బస్తి,మంకలమ్మతోట బస్తీల నందు



ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటి,ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు బస్తీవాసులు అడుగడుగునా పులవర్షం కురిపించి,మంగళహారతులతో స్వాగతం పలికారు.తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సమిష్టి కృషి వల్లే ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఇంతటి అఖండ విజయం సాధ్యమైంది అని తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు,ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు.గత ఎల్.బి.నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు నన్ను ఎలా గెలిపించారో ఇప్పుడు కూడా మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి అయిన రాగిడి లక్ష్మారెడ్డి గారిని కూడా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.నియోజకవర్గ అబివృద్దే మా లక్ష్యం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,ఉద్యమకారులు,మాజీ డివిజన్ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ, దేవస్థానము, వార్డు ఏరియా కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, మహిళామణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక ఆటోను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు. బోధన్ మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతం కల్దుర్కి గ్రామం నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం తెల్లవారుజామున రూరల్ పోలీసులు దాడిచేసి వాహనాలను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వాహనాలను రూరల్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం, మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ నాగనాథ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలోఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్‌పల్లి ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని చిన్నశివునూర్ చౌరస్తా వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చేగుంటలో నివాసం ఉంటున్న న్యాలపల్లి బాల్‌రాజు(45) అనే వ్యక్తి బైక్‌పై చేగుంటకు బైక్‌పై వెళ్తున్నాడు. ఇదే సమయంలో అతడి బైక్‌ను(బైక్ ) కారు ఢీ కొట్టింది. కిందపడ్డ అతడిపై నుంచి కంటెనర్ వాహనం దూసుకెళ్లడంతో అక్కక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ బాల్‌రాజు తెలిపారు. బాల్‌రాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-04-2024


# అనీల్ కుమార్‌కి మద్దతుగా బారాస రోడ్ షో..

## కార్నర్ మీటింగ్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌కి మద్దతుగా బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు, నాగారం, సోమేశ్వర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించి న బారాస నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎన్డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ.. నాలుగు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో బాన్సువాడ నియోజకవర్గం నుండి పోచారం శ్రీనివాసరెడ్డి కి మంచి మెజారిటీ ఇచ్చారు.అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి కూడా మనమందరం మద్దతు తెలిపి మంచి మెజారిటీతో గెలిపించాలి.మన బాన్సువాడ నియోజకవర్గంలో బారాస పార్టీ గెలిచినా రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది. డిసెంబర్ 9 అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎవరికైనా వచ్చిందా అని రైతన్నలను అడుగుతున్నా.రైతుబంధు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు. రద్దీకి అనుగుణంగా అవసరమైనన్ని బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సీట్ల కోసం నిత్యం గొడవలు జరుగుతున్నాయి.మగవారికి అసలు బస్సులో చోటు ఉండడం లేదు.ఉచిత ప్రయాణం పథకంతో బస్సులలో రద్దీ పెరుగుతదని తెలిసినా బస్సుల సంఖ్యను పెంచడం లేదు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదలకు ఠంచనుగా పెన్షన్లు వచ్చేవి. రైతుబంధు డబ్బులు సమయానికి రైతుల బ్యాంకు అకౌంట్లలో వేసేవారు. పెళ్ళైన రెండు నెలలోనే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం లక్షా నూటపదహార్లు అందేవి. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పథకాన్ని అమలు చేయలేదు. పేదలకు పథకాలను అమలు చేసే మగాడు కేసీఆర్ మాత్రమే. మళ్ళీ కేసీఆర్ వస్తేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుంది.బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసిపోయాయి. బారాస ప్రభుత్వంలో పోచారం శ్రీనివాసరెడ్డి స్పీకర్ హోదాలో బాన్సువాడ నియోజకవర్గానికి పుష్కలంగా నిధులను తెచ్చి పనులను మంజూరు చేయించారు.అభివృద్ధి పనుల కోసం తెచ్చిన నిధులను ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటు న్నారు. పనులను క్యాన్సిల్ చేయిస్తున్నారు. ప్రజలు బాగుపడడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదు. పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ ఏ అభివృద్ధి పనులు చేయలేదు.అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీ గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు.పదిహేను సంవత్సరాలు ఏ పని చేయని వాళ్ళకు మనం ఎందుకు ఓటు వెయ్యాలి.గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. అందరం కలిసి బలహీన వర్గాల బిడ్డను బారీ మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే యువకులకు ఉద్యోగ అవకా శాలు వస్తాయి.అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి, బాన్సువాడ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్ ,బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏరువాల కృష్ణారెడ్డి, బాన్సువాడ మాజీ ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింలు, నాయకులు దొడ్ల వెంకటరామిరెడ్డి, ఎజాజ్ ,సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, తో పాటు స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బీఆరెస్ మండల కార్యదర్శి..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలం బీఆరెస్ పార్టీ మండల కార్యదర్శి, జానకంపేట్ గ్రామ ఆ పార్టీ ఎంపిటిసి మంద సంజీవ్ ఆదివారం బిఆర్ఎస్ ను వీడి బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సమక్షంలో ఆయన బిజేపి పార్టీలో చేరారు. ఈ మేరకు సంజీవ్ తో పాటు పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి ఎంపీ అరవింద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో బిజేపి టికెట్ పై ఎంపిటిసిగా గెలిచిన మంద సంజీవ్ ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే తిరిగి ఆయన బిజేపి లో చేరారు. పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో బిజేపి పార్టీలో తిరిగి చేరాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి కోరడంతో మంద సంజీవ్ బిజేపి పార్టీలొ చేరారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు కు కృషి చేస్తానని మంద సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బిజేపి మండల అద్యక్షుడు ఇంద్రకరణ్, మహేష్ గౌడ్, చిలుక ప్రవీన్,నిఖిల్ , సందీప్, గణేష్, సంతోష్, బిరవి, సాయి కిరణ్, చరణ్,రవి,మిద్దె సురేష్, చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

# కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి

# రూ.1,00,116లు విరాళం

## కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





రాజకీయాలకు అతీతంగా గౌడన్నలంతా శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం,గుండంరాజు పల్లి గ్రామంలో ,శ్రీ కంఠమహేశ్వర స్వామి –సూరమాంబ దేవి కళ్యాణ మహోత్సవానికి యువదలపతి – కిసాన్ పరివార్ అధినేత – ముఖ్య అతిథిగా హాజరై కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు భూపాల్ నాయక్ కి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి 1,00,116 /– రూపాయలు మహోత్సవ కార్యక్రమానికి విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ అధినేత నవావత్ భూపాల్ నాయక్ మాట్లాడుతూ గుండంరాజుపల్లి గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠలో నేను ఒక భాగం అవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోసి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి ఎంతో గొప్ప ఉధ్యమ వీరుల వారసులైన గౌడన్నల మధ్య నేను పాలుపంచుకోవడం గర్వకారణమని అన్నారు. ఏ కపటం లేకుండా ప్రతి మనిషికి ఎంతో ఆరోగ్యాన్నిచ్చే, దేవతలు సైతం సేవించిన అమృతం లాంటి సురాపానీయం అందించడానికి మన గౌడన్నలు తమ ప్రాణాలనే పనంగా పెడుతున్నరనడం అతిశయోక్తి కానే కాదన్నారు. గౌడన్నలు ఇంకా ఎన్నాళ్ళు మోకు ముస్తాదు మీద ఆధార పడాలి? ఇంకా చాలు నాతో కలవండి, మీ పిల్లల భవిష్యత్ కోసం మీరు ఎప్పుడు సహాయం అడిగినా విధ్య రూపంలో గానీ, ఉధ్యోగం రూపంలో గాని, వైద్యం రూపంలో గాని మీకు అండగా ఉండటానికి ఎప్పుడైనా సిద్ధం అని మీ అందరి సమక్షంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి సాక్షిగా మాటిస్తున్నానని అన్నారు. వారితో పాటు లంబాడీ హక్కుల పోరాట సంఘం (LHPS) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,భూపాల్ నాయక్ టీమ్ సభ్యులు మరిపెడ మండల అధ్యక్షులు ఏడెల్లి వెంకన్న,కారంపురి వెంకటేశ్వర్లు.సీరోలు మండల అధ్యక్షులు విష్ణు నాయక్,కురువి మండల అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్,చిన్నగూడూరు మండల అధ్యక్షులు శంకర్ నాయక్,భూపాల్ నాయక్ 7 మండలాల ఎంచార్జులు...ఈ కార్యక్రమంలో వారివెంట గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలోనే తొలుత

# ఎఫ్.పి.సి.ల ద్వారా ధాన్యం కొనుగోలు

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో వరంగల్ మహిళల పనితీరు అద్భుతం

## వరంగల్ జిల్లా సిబ్బంది సేవలు అభినందనీయం

## జిల్లాలో పర్యటించిన సెర్ప్ రాష్ట్ర బృందం

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:




వరంగల్ జిల్లా మహిళలు సెర్ప్ సిబ్బంది సలహాలు సూచనలతో వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అద్భుతంగా నిర్వహిస్తున్నారని సెర్ప్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సి.హెచ్.శ్రీనివాస్, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ లు అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాలోని రాయపర్తి, వర్ధన్నపేట మండలాలలో పర్యటించారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో పీఎంఎఫ్ఎంఈ స్కీం ద్వారా రూ.10 లక్షలతో ఏర్పాటుచేసిన (ఫుడ్ ప్రాసెసింగ్) బేకరీ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా డిఆర్డిఏ కార్యాలయంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవిలను తన చాంబర్లో మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వర్ధన్నపేట, రాయపర్తి మండలాల మహిళల సహకారంతో సూర్యోదయ రైతు ప్రొడ్యూసర్ కంపెనీ (ఎఫ్.పి.సి) ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ పర్యటనలో ఎఫ్ఈజి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏపీఎం లు వేణు, కిరణ్, సిసి గోలి కొమరయ్య, వివోఏ రమ్య, నిర్వాహకులు, వివో ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# జన్కంపేట్‌లో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



## 25 మంది టీచర్లను సన్మానించినా పూర్వపు విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త –ఎడపల్లి

1980 నుండి 2004 వరకు నవీపేట్ మండల కేంద్రంలోని మాధవ హైస్కూల్లో చదువు చెప్పిన టీచర్లతో 2003–04 బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులు చూపిన సన్మార్గం వల్లే తాము ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమైందని 2003–04 సంవత్సరంలో 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. 20 సంవత్సరాల అనంతరం తమ బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థులు మళ్ళీ కలుసుకోవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా పోయాయని పలువురు వ్యాఖ్యానించారు. జన్కంపేట్ గ్రామంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆపాఠశాల పూర్వపు విద్యార్థులకు విద్యానందించిన 25మంది ఉపా ధ్యాయులు ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. ఈ మేరకు తమకు ప్రాథమిక దశలో విద్యను అందించిన ఉపాధ్యాయులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు.తమ గత అనుభవాలను నెమరు వేసుకొంటూ ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ...తమకు విద్యనందించిన ఉపాధ్యా యులను,తోటి మిత్రులను 20సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉపా ధ్యాయులు తమకు చక్కని బోధనతో పాటూ వారు చూపిన మార్గములో నడవడంతో ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్థిరపడినట్లు వారు పేర్కొన్నారు. గతంలో సౌకర్యాల లేమితో కూడా తాము విద్యానభ్యసించడంలో కృషి చేయడంతో తామందరం జీవితంలో స్థిరపడినట్లు వారు పేర్కొన్నారు. తమ బ్యాచ్ లో కొందరు ఉన్నత విద్యలో మంచి ప్రతిభ కనబరచి అమెరికా వంటి దేశాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం స్థిరపడినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రామగౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, సంతోష్ కుమార్, ధనరాజ్, కళ్యాణి, ఉజ్వల బిందు, శ్రీనివాస్, లత, ప్రవీణ్ కుమార్, ఉప్పు నరేష్, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి

# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత



టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు ఆరెల్లి బోంద్యాలు–పద్మల కుమార్తె ఉష (మానసిక వికలాంగురాలు) వివాహం సందర్భముగా ఎస్.ఆర్.ఆర్. ఎం.డి పరుపాటి శ్రీనివాసరెడ్డి తరపున ఆర్థిక సహాయాన్ని బిల్లా వెంకట్ రెడ్డి అందించారు. గ్రామస్తులు అడగ్గానే స్పందించి, నిరుపేద కుటుంబానికి నేను అండగా ఉంటానని వారి తరపున ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు, బంధుమిత్రుల సమక్షంలో అందించారు. వారి సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ సారయ్య, బిల్లా వెంకట్ రెడ్డి, మంద యాకన్న, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

## అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయ పలకరింపులు



టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని నరేంద్ర గురుకుల విద్యాలయం 10వ తరగతి (2003–04) బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయ బృందానికి శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. 20 వసంతాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలవటం చాలా ఆనందంగా ఉందని, ఒకరికొకరు ఆత్మీయ పలకరింపులతో సరదాగా గడుపుతూ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు నాటి అనుభవాలు, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు అందరూ ప్రస్తుతం వివిధ రంగాల్లో ఎదిగిన తీరు చూసి, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, కొమురయ్య, వసంత మేడం, శ్రీనివాస్, డి.కె.వెంకన్న, నరేష్, భిక్షపతి, రాము, జగదీశ్వర్, మహేంద్ర మేడం, విద్యార్థులు మహేష్, అనిత, ప్రియాంక, సంగినేని మమత, కత్తి స్రవంతి, రామరాజు, అనీల్, సుభాష్, రాజ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
29-04-2024


# జెండా మోసే క్యాడరే

# కాంగ్రెస్ పార్టీ పట్టుకొమ్మలు

- గ్రామ, మండల కమిటీల తీర్మానాలు, ఎమ్మెల్యే అనుమతులు లేకుండా గాంధీభవన్ ఘర్ వాపసీ చేరికలు చెల్లవు..
- పార్టీకి ద్రోహం చేసిన పల్టీమార్ నాయకులు కాంగ్రెస్ లో చేరే హక్కులేదు.. సహాయ నిరాకరణ తప్పదు
- గాంధీభవన్ లోని నాయకులకు స్థానిక పరిస్థితులు తెలియక వాటిలో చేర్చుకుంటారు
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భువనగిరి మండల నాయకులకు ఎలా పార్టీ శాలువాలు కప్పుతారు?
- భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరిక





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ పార్టీలో నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ నిజాయితీ కలిగిన కేడర్ దశాబ్దాల తరబడి జెండాలు మోస్తూ పార్టీని నమ్ముకున్న నిఖాలసైన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎందరో నాయకులను తయారు చేస్తూ వచ్చింది. వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్తుంటారు, అధికార దాహంతో మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీలో షర్టులు మార్చినంత టైంలో అధికార పార్టీలో చేరుతుంటారు. ఈ పరిస్థితులలో పార్టీ జెండా మోస్తున్న నిఖాలసైనా కాంగ్రెస్ క్యాడర్ మనోభావాలకు వ్యతిరేకంగా పార్టీలో చేరే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సీనియర్ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో గత 10 సంవత్సరాలు టిఆర్ఎస్ అధికార పార్టీలో ఉంటూ,అధికారం పోగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారు ముందుగా కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న కాంగ్రెస్ గ్రామ కమిటీల, మండల కమిటీల అనుమతులతో పాటు, నియోజకవర్గ ఎమ్మెల్యేల సమ్మతితో పార్టీలో చేరాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్‌లు డిమాండ్ చేసారు. ఆదివారం భువనగిరి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ లో అధికారం చేలాంచినవారు, వివిధ కేసుల్లో ఉన్నవారు అధికార పార్టీ అండ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండటమే గాక వారికి పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలలో సాహాయనిరాకరణ కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ లో చేరాలనుకుంటున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ముందస్తుగా ఆయా గ్రామ కమిటీలతో సంప్రదించి, అనంతరం మండల కమిటీ తీర్మానాలు చేయించి ఎమ్మెల్యే అనుమతితో పార్టీలో చేరాలని హితవు పలికారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు వారు టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో, పార్టీకి చేసిన ద్రోహం చేసి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్న వారికి పార్టీ అగ్ర నాయకత్వం స్థానిక పరిస్థితులను తెలుసుకోకుండా పార్టీ కండువా కప్పే ముందు స్థానిక మండల, గ్రామ కమిటీల అభిప్రాయం తీసుకోవాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గాంధీభన్ లో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా నెలకొన్న గందరగోళ పరిస్థితులను నిశితంగా పరిశీలించిన టిపిసిసి తాత్కాలికంగా ఇతర పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేసుకోవడం నిలిపివేసింది. అంతేగాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎలా స్థానిక నాయకత్వం అనుమతులు లేకుండా ఎలా చేర్చుకుంటారని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. అంతేగాక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో 10 సంవత్సరాలు అంటకాగిన ఎవరి పడితే వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూపోతే గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన క్యాడర్ సంగతేందని వారు ఆవేదన వ్యక్త పరిచారు. వారి చేరికలతో కాంగ్రెస్ పార్టీకి నష్టంమే తప్ప లాభమేంటని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలు, అధికార దర్పం కోసం పార్టీలు మారే కుటిల రాజకీయ నాయకులతో అసలు సిసలైన కాంగ్రెస్ నేతలు అప్రమత్తంగా ఉండాలని వారు అవకాశం చూసి పార్టీలో వర్గాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా జండా మోసిన కేడర్ మనోభావాలను గుర్తించి గాంధీ భవన్ లో పార్టీలో చేరే వారి వివరాలను ఆయా గ్రామ కమిటీలు, మండల కమిటీలు, అయ్యా ప్రాంతాల నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సంప్రదించి పార్టీలో నాయకులు చేర్చుకుంటే భవిష్యత్తులో దశాబ్దాల తరబడి కాంగ్రెస్ జెండా మోసే నాయకులు కార్యకర్తలతో ఎటువంటి విభేదాలు ఏర్పడబోవని వారు హితో పలికారు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జాగ్రత్తతో ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవాలని కోరారు. ఈ మీడియా సమాజంలో భువనగిరి పట్టణ కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్,భువనగిరి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల పార్టీ కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు అవేస్ చిస్తి, పులిగిల్ల బాలయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షానోర్ బాబా, కొండల్ , ఇక్కి బాలయ్య, గొల్లపల్లి అశోక్, చుక్క స్వామి,ఆది నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై సరళ వైఖరి వారి అభిమతం
## మమతపై నడ్డా ఆరోపణ

**బహరాంపూర్ (పశ్చిమ బెంగాల్) :** 'ఉగ్రవాదంపై సరళంగా వ్యవహరించే' ప్రభుత్వం కేంద్రంలో ఉండాలని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధ్యక్షురాలు మమతా బెనర్జీ కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా ఆదివారం ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో నడ్డా ప్రసంగిస్తూ, మమతా బెనర్జీ సారథ్యంలోని టిఎంసి ప్రభుత్వం అవినీతి, దోపిడీ, బుజ్జగింపు, వివక్షలకు పేరొందిందని అన్నారు. 'మేము 'మజ్బూత్ సర్కార్' గురించి మాట్లాడుతుంటాం. కానీ మమతా బెనర్జీ 'మజ్బూర్ సర్కార్'ను కోరుకుంటున్నారు. బుజ్జగింపు, అవినీతి, వివక్షపై విశ్వాసం ఉన్న, ఉగ్రవాదులపై సరళ స్వభావం ఉన్న ప్రభుత్వం ఢిల్లీలో ఉండాలని ఆమె వాంఛిస్తున్నారు. చొరబాటుదారుల పట్ల సుముఖంగా ఉండే, సిఎఎను వ్యతిరేకించే ఆమె బుజ్జగింపు రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నాం. ఆమె ప్రభుత్వానికి ఉగ్రవాదులపై సానుభూతి ఉంది' అని కూడా నడ్డా ఆరోపించారు. సుమారు 26 వేల మంది ఉద్యోగాలు కోల్పోవలసి వచ్చిన స్కూలు ఉద్యోగాల కుంభకోణాల గురించి నడ్డా ప్రస్తావిస్తూ, టిఎంసి పాలనలో అవినీతి, లూటీ పరిపాటిగా మారాయని ఆయన ఆరోపించారు. 'పశ్చిమ బెంగాల్‌లోని ఈ ప్రభుత్వం లెక్కలేని కుంభకోణాలు మినహా మరేమీ ఇవ్వలేదు. ఇటీవల వెలుగులోకి వచ్చిన టీచర్ల రిక్రూట్‌మెంట్ కుంభకోణం వల్ల వేలాది మంది జీవనోపాధికి, అవకాశాలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అవినీతి, లూటీ దైనందిన కార్యక్రమాలుగా మారాయని ఇది నిరూపిస్తోంది' అని నడ్డా పేర్కొన్నారు. నడ్డా కాంగ్రెస్‌పై విరుచుకుపడుతూ, వృద్ధ పార్టీ 'బుజ్జగింపు రాజకీయాలను హేయనీయంగా ప్రదర్శిస్తూ ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టి సోదరులు, సోదరీమణుల హక్కులను కబళించాలనే ఆత్రుతతో ఉన్నది, రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లింలను బుజ్జగిస్తున్నది' అని ఆరోపించారు.

## అమెరికాలో టోర్నడోల బీభత్సం

అమెరికా లోని నెబ్రాస్కా రాష్ట్రంలో గత వారం రోజులుగా టోర్నడోల ప్రభావం విపరీతంగా ఉంటోంది. సుడిగాలులు అనేక ఇళ్లను ధ్వంసం చేస్తున్నాయి. నెబ్రాస్కాకు ఉత్తరాన సుడిగాలి దుమారానికి వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఓ ట్రక్కు హైవే మధ్యలో బోల్తాపడింది. 70 కి పైగా సుడిగాలులు నమోదు కాగా, వాటిలో ఎక్కువ భాగం నెబ్రాస్కా లోని రవాణా కేంద్రమైన ఒమాహా చుట్టూ ఉన్నాయి, దాదాపు 11000 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు తెగిపోయాయి.

## రూ. 600 కోట్ల డ్రగ్స్ పట్టివేత



దేశంలో మరో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) ఛేదించింది. భారత్ లోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేయాలనుకున్న పాకిస్థానీయుల కుట్రల్ని భగ్నం చేసింది. యాంటీ టెర్రరిస్ట్ స్కాడ్ (ఎటిఎస్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా రూ. 602 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ తీరంలో ఏకంగా 86 కిలోల డ్రగ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. నిందితులను అదుపు లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా, ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. వారిని చుట్టుముట్టిన 14 మందిని అరెస్ట్ చేశారు. వీరిని పాకిస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఇటీవల గుజరాత్, రాజస్థాన్‌లో రహస్యంగా నడుపుతున్న డ్రగ్ ల్యాబ్‌ల గుట్టును నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రట్టు చేసింది. ఈ ప్రాంతం లోని మూడు తయారీ కేంద్రాల నుంచి సుమారు రూ. 300 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే గుజరాత్ తీరంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.

## హంగ్ వస్తే మనమే కీలకం

(మొదటి పేజీ తరువాయి)..



తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మైనార్టీ గురుకులాలు పెట్టి మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనిందించామని చెప్పారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### 'కడియం' శాశ్వత రాజకీయ సమాధి

కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ సమాధి అవుతాడని కేసీఆర్ అన్నారు. ఇక్కడ ఆయనకు పార్టీ టికెట్ ఇవ్వడమే కాకుండా ఉపముఖ్యమంత్రిని చేశామని, అయినా ద్రోహం చేశారని తెలిపారు. సుప్రీంకోర్టుకు పోయేయైన ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో మూడు నెలల్లో ఉప ఎన్నిక రాబోతున్నదని, ఈ ఉప ఎన్నికలో డాక్టర్ టి. రాజయ్య ఎమ్మెల్యే కాబోతున్నారని తెలిపారు. ద్రోహులకు ఇదే గుణపాఠమన్నారు. ఈ రోడ్డు షోలో వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్, శాసనమండలి వైస్ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూధనాచారి, బస్వరాజ్ సారయ్య, మాజీ ఛీఫ్‌విప్ దాస్యం వినరుభాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు..

(మొదటి పేజీ తరువాయి)..

మార్గదర్శనం చేశారని అన్నారు. భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలిపేందుకు మోడీ అవిరళ కృషి సలుపుతున్నారని అన్నారు. తాను రాజకీయ నాయకుడిని కానని, కేవలం ఒక సగటు భారతీయుడిగా తన వాదనలను వినిపిస్తున్నానని స్పష్టం చేశారు. విద్య అన్నది పొట్టకూటి కోసం కానేకాదని, సమాజంలో ఉత్తమ పౌరుడిగా తనను తాను తయారుచేసుకునేందుకు విద్యమాత్రమే సాధనం అని అన్నారు. అటువంటి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి విద్యాపీఠాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ్ అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్, క్షేత్ర ప్రచారక్ సుధీర్, సహప్రచారక్ భరత్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, విద్యాభారతి క్షేత్ర అధ్యక్షులు డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు, సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, ప్రాంత ఉపాధ్యక్షులు పసర్తి మల్లయ్య, కార్యదర్శి ముక్కాల సీతారాములు, సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్, పాఠశాల అధ్యక్షులు తేలుకుంట్ల రమేష్‌గుప్త, కార్యదర్శి విష్ణువర్ధన్‌రాజు పాల్గొన్నారు.

# దళితులను అనగతొక్కిన ఘనత కడియంది

### బీజేపీతోనే దళితులకు న్యాయం
### వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవించి ఏ ఒక్క దళితుడిని ఎదగనీయకుండ అనగతొక్కిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరిదని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట లక్ష్మి గార్డెన్స్ లో ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ ఎస్సీ మోర్చ సమ్మేళనం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటువేస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులను అవమానపరిస్తే ప్రదాని మోడీ అక్కున చేర్చుకున్నారు. అందుకు సాక్ష్యం మాదిగల సభకి ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా రావడం. మాదిగ బిడ్డ అయినా నాకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడమన్నారు. అలాగే ప్రదాని మోడీ దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతి చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. దక్షిణ భారత దేశం నుండి ఇద్దరు మాదిగలను కేంద్ర మంత్రులను చేసిన చరిత్ర బీజేపీది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి 40 ఏళ్లు దళిత రిజర్వేషన్ ఫలాలు అనుభవించావు. ఇపుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులకు టికెట్ దక్కకుండా చేసి సిగ్గులేకుండా పోటీ చేస్తున్నావని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మా దళితులు నీకు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిది మహేందర్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, రాజేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, రాష్ట్ర కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, కౌన్సిలర్ అనిత-సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి, ఎమ్మార్పిఎస్ నాయకులు మహేందర్, నారాయణ, బీజేపీ నాయకులు మార్టిన్ లూథర్, బన్న ప్రభాకర్, ఎస్సిమోర్చ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామమందిరంపై 70 ఏళ్లుగా
## తేల్చని కాంగ్రెస్ : అమిత్ షా



రామ మందిరం అంశాన్ని ఎటూ తేల్చకుండా కొనసాగించినందుకు' ప్రతిపక్షంపై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం విమర్శనాస్త్రాలు సంధించారు. 'కరసేవకులపై కాల్పులు జరిపిన వారికి, రామ మందిరం నిర్మించిన వారికి' మధ్య ఎన్నికల పోరులో ప్రజలు ఒకరిని ఎంచుకోవాలని అమిత్ షా కోరారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఈటాహ్ కాస్‌గంజ్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజ్‌వీర్ సింగ్ తరపున బహిరంగ ర్యాలీలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. రామ మందిరం ప్రతిష్ఠాపన ఉత్సవానికి హాజరు కానందుకు ప్రతిపక్ష నేతలను అమిత్ షా విమర్శిస్తూ, 'ప్రతిష్ఠాపన ఉత్సవానికి హాజరుకాని వారికి కరసేవకులపై కాల్పులు జరిపింది తామేనని తెలుసు' అని అన్నారు. 'రామ భక్తులపై కాల్పులు జరిపిన వారు, రామ మందిరం నిర్మించిన వారు' అనే రెండు గ్రూపులు ఉన్నాయని, జనం ఒక గ్రూప్‌ను ఎంచుకోవాలని ఆయన అన్నారు. 'కాంగ్రెస్, రాహుల్ 'బాబా', అఖిలేశ్ యాదవ్ పార్టీ (సమాజ్‌వాది పార్టీ) 70 ఏళ్లకు పైగా రామ మందిరం అంశాన్ని నాన్చారు. మీరు మోడీజీని రెండవ సారి ప్రధానిని చేశారు. ఆయన జనవరి 22న ప్రతిష్ఠాపన ఉత్సవం నిర్వహణ ద్వారా 'జై శ్రీరామ్' అన్నారు' అని అమిత్ షా చెప్పారు. వెనుకబడిన వర్గాల వారిని ప్రతిపక్షాలు అలక్ష్యం చేశాయని కూడా మంత్రి ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తరువాత వారికి హక్కులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని అమిత్ షా తూర్పారపడుతూ, 'బిజెపికి 400 సీట్లు వచ్చినట్లయితే, అది రిజర్వేషన్ తొలగిస్తుందని రాహుల్ గాంధీ చెబుతున్నారు. మాకు రెండు సార్లు పూర్తి మెజారిటీ లభించిందని, కానీ నరేంద్ర మోడీ రిజర్వేషన్ మద్దతుదారు అని చెప్పాలని అనుకుంటున్నాను' అని తెలిపారు. 'బిజెపి ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలకు రిజర్వేషన్లను తొలగించదని, వేరెవరినీ ఆ పని చేయనివ్వదని చెప్పాలని అనుకుంటున్నా' అని అమిత్ షా తెలిపారు. నిరుపేదలకు ఉచిత రేషన్, ఇళ్లుతో సహా బిజెపి పథకాలను అమిత్ షా వివరిస్తూ, బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే, ఉచిత రేషన్ పథకం 2029 వరకు కొనసాగుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులను మాత్రమే ఎన్నికల్లో నిలబెట్టినందుకు సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌ను ఆయన విమర్శించారు. సమాజ్‌వాది పార్టీ ప్రభుత్వ హయాంలో జనం వలస వెళ్లవలసి వచ్చేదని అమిత్ షా ఆరోపిస్తూ, ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి పాలనలో 'జనం కాకుండా గూండాలే వలస వెళ్లవలసి వస్తోంది' అని చెప్పారు. 'ఉత్తర ప్రదేశ్‌లో ఒకప్పుడు బాంబులు పేలుతుండేవి. ఇప్పుడు మోడీ నాయకత్వంలో ఎగుమతి కోసం 'బాంబుల' తయారీ జరుగుతోంది' అని అమిత్ షా తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066